ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :215 శనివారం మే 29 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

## మూడు నెలల్లో తీర్పు తప్పనిసరి

-తీర్పుల ఆలస్యంపై సుప్రీంకోర్టు ఆందోళన
-బెయిల్ కేసుల్లో వెంటనే తీర్పు ఇవ్వాలని ఆదేశం
-పిటిషనర్లకు త్వరగా న్యాయం అందించాలన్న సూచన





న్యూఢిల్లీ, 29 మే (మనప్రజాప్రతినిధి): దేశంలోని హైకోర్టులు కేసుల విచారణ పూర్తయిన తర్వాత తీర్పును రిజర్వ్ చేసి దీర్ఘకాలం పెండింగ్‌లో ఉంచకుండా గరిష్ఠంగా మూడు నెలల్లోగా తుది తీర్పును వెల్లడించాలని సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. తీర్పుల ఆలస్యం కారణంగా పిటిషనర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, న్యాయం ఆలస్యమైతే దాని ప్రభావం ప్రజల హక్కులపై పడుతుందని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ మేరకు శుక్రవారం వెలువడిన ఆదేశాలు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని హైకోర్టులకు వర్తిస్తాయని పేర్కొంది. ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి సభ్యులుగా ఉన్న ధర్మాసనం ఈ మార్గదర్శకాలను జారీ చేసింది. విచారణ పూర్తయిన తర్వాత తీర్పును రిజర్వ్ చేసిన తేదీ నుంచి గరిష్ఠంగా మూడు నెలల వ్యవధిలోనే తీర్పును ప్రకటించాలని స్పష్టంగా సూచించింది. ముఖ్యంగా వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన కేసుల్లో అంతకంటే ముందుగానే తీర్పు ఇవ్వాల్సిన అవసరం ఉందని న్యాయస్థానం అభిప్రాయపడింది.బెయిల్ దరఖాస్తులకు సంబంధించిన కేసుల్లో మరింత వేగంగా వ్యవహరించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. బెయిల్ కేసులపై విచారణ ముగిసిన రోజే సాధ్యమైనంత వరకు తీర్పు వెల్లడించాలని, ఒకవేళ తీర్పును రిజర్వ్ చేయాల్సి వస్తే మరుసటి రోజుకే ఆదేశాలు వెలువడాలని పేర్కొంది. నిందితుల స్వేచ్ఛకు సంబంధించిన అంశాల్లో అనవసర జాప్యం ఉండకూడదని స్పష్టం చేసింది. బెయిల్ లేదా విడుదలకు సంబంధించిన ఆదేశాలు వెలువడిన వెంటనే వాటిని జైలు అధికారులకు త్వరితగతిన చేరవేయాలని కూడా సుప్రీంకోర్టు సూచించింది. బెయిల్ మంజూరైన వ్యక్తులు అన్ని విధానాలు పూర్తి చేసుకుని వీలైతే అదే రోజు విడుదల కావాలని, అది సాధ్యంకాకపోతే కనీసం మరుసటి రోజుకైనా విడుదల జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. ఈ విషయంలో పరిపాలనా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని సూచించింది.కేవలం హైకోర్టులకే కాకుండా కింది స్థాయి కోర్టులు కూడా ఇదే విధానాన్ని అనుసరించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అండర్‌ట్రయల్ ఖైదీలకు సంబంధించిన వ్యవహారాల్లో తీర్పులు వెలువడిన వెంటనే సమాచారాన్ని సంబంధిత అధికారులకు అందించి, అవసరమైన ప్రక్రియలను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించింది. ఖైదీలు అనవసరంగా జైలులో ఉండకుండా చర్యలు తీసుకోవడం న్యాయవ్యవస్థ బాధ్యత అని పేర్కొంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 ప్రకారం ఈ ఆదేశాలను జారీ చేసిన సుప్రీంకోర్టు, న్యాయం కోసం వేలాది మంది పిటిషనర్లు కోర్టుల ఎదుట ఎదురుచూస్తున్న పరిస్థితిని గుర్తు చేసింది. వారికి త్వరగా న్యాయం అందించడం న్యాయవ్యవస్థ కనీస కర్తవ్యమని పేర్కొంటూ, తీర్పుల జాప్యాన్ని తగ్గించేందుకు ఈ మార్గదర్శకాలు ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేసింది.

## ఆసిఫాబాద్‌లో గవర్నర్ పర్యటన



- ఐడీఓసీకి చేరుకున్న గవర్నర్
- ప్రజాప్రతినిధుల ఘన స్వాగతం
- పోలీసుల గౌరవ వందనం

ఆసిఫాబాద్, మే 29 (మనప్రజాప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా శుక్రవారం ఆసిఫాబాద్ సమీకృత జిల్లా కార్యాలయ సముదాయానికి చేరుకున్నారు. గవర్నర్ రాక సందర్భంగా జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. కార్యాలయ ప్రాంగణంలో అధికారులు, ప్రజాప్రతినిధులు స్వాగత కార్యక్రమాలను నిర్వహించారు. గవర్నర్ రాకతో సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం పరిసర ప్రాంతాలు సందడిగా మారాయి. జిల్లా పరిపాలనకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పించేందుకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేశారు. భద్రతా పరంగా కూడా ప్రత్యేక చర్యలు చేపట్టారు.గవర్నర్‌కు జిల్లా కలెక్టర్ కె. హరిత, జిల్లా పోలీసు అధికారి నితికా పంత్ ఘన స్వాగతం పలికారు. వారితో పాటు ఆసిఫాబాద్ శాసనసభ్యురాలు కోవ లక్ష్మి, సిర్పూర్ శాసనసభ్యుడు పాల్వాయి హరీష్ బాబు కూడా గవర్నర్‌ను ఆత్మీయంగా ఆహ్వానించారు. గవర్నర్ రాక సందర్భంగా అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి మర్యాదపూర్వకంగా స్వాగతించారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు, పరిపాలనా అంశాలకు సంబంధించిన వివరాలను తెలియజేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు వెల్లడించారు.అనంతరం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో గవర్నర్‌కు పోలీసు శాఖ తరఫున గౌరవ వందనం నిర్వహించారు. పోలీసు బృందం క్రమశిక్షణతో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని గవర్నర్ పరిశీలించి వందనం స్వీకరించారు. కార్యక్రమం అత్యంత గౌరవప్రదంగా సాగింది. గవర్నర్ సందర్శన నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించింది. ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్న ఈ కార్యక్రమం జిల్లాలో ప్రాధాన్యతను సంతరించుకుంది. గవర్నర్ పర్యటన సందర్భంగా పలు పరిపాలనా అంశాలపై చర్చలు జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## పట్టణ పేదలకు గృహభరోసా



- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా
- సమగ్ర ప్రణాళికలపై దృష్టి
- వేగంగా పనుల ప్రారంభం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్, మే 29 (మనప్రజాప్రతినిధి): పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద కుటుంబాలకు సౌకర్యవంతమైన, భద్రమైన, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన ఇళ్లను అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం కార్యాచరణను వేగవంతం చేస్తోంది. రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అర్బన్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై పలు కీలక అంశాలను చర్చించారు. పట్టణాల్లో నివసించే పేదలకు ఉపాధికి ఆటంకం కలగకుండా గౌరవప్రదమైన జీవనం అందించాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన అర్బన్ ఇందిరమ్మ గృహ నిర్మాణ కార్యక్రమం అమలుపై సమావేశంలో విస్తృత చర్చ జరిగింది. క్యూర్ పరిధిలోని ఇరవై నాలుగు నియోజకవర్గాల్లో తొలి విడతగా లక్ష ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం సిద్ధమవుతున్న నేపథ్యంలో అధికారులు రూపొందించిన పలు నమూనా డిజైన్లను మంత్రి పరిశీలించారు. నిర్మాణ నాణ్యతతో పాటు భవిష్యత్ అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకొని రూపకల్పనలు ఉండాలని స్పష్టం చేశారు.రాబోయే నలభై నుంచి యాభై సంవత్సరాల అవసరాలను ముందుగానే అంచనా వేసి నిర్మాణాలు చేపట్టాలని మంత్రి సూచించారు. కేవలం నివాస గృహాల నిర్మాణంతో సరిపెట్టకుండా, ప్రజల జీవన విధానం, జనాభా

3

## యాసంగిలో జాతీయ అగ్రస్థానంలో తెలంగాణ





- అరవై లక్షల టన్నుల కొనుగోలు
- రైతుల ఖాతాల్లో చెల్లింపులు
- దేశానికి ధాన్య భాండాగారం

హైదరాబాద్, 29 మే (మనప్రజాప్రతినిధి): యాసంగి సీజన్‌లో వరి ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్ర సచివాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా యాసంగి సీజన్‌లో జరుగుతున్న మొత్తం ధాన్యం కొనుగోళ్లలో ప్రస్తుతం సుమారు 60 శాతం తెలంగాణ నుంచే జరుగుతోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సీజన్ ముగిసే నాటికి ఈ వాటా 75 శాతానికి చేరుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 24 లక్షల మెట్రిక్ టన్నులు, తమిళనాడులో 11 నుంచి 12 లక్షల మెట్రిక్ టన్నులు, మహారాష్ట్రలో 3 లక్షల మెట్రిక్ టన్నులు, కేరళలో సుమారు 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు కాగా తెలంగాణ 60 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలుతో అగ్రస్థానంలో నిలిచిందని వివరించారు.కేంద్ర ప్రభుత్వం తెలంగాణ నుంచి 52 లక్షల మెట్రిక్ టన్నుల వరకు మాత్రమే కొనుగోలు చేయడానికి అంగీకరించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 60 లక్షల మెట్రిక్

3

## ఆపరేషన్ సిందూర్‌కు రక్షణ మంత్రి ప్రశంసలు



-సైనికుల ధైర్యసాహసాలకు నివాళి
-ఆధునిక యుద్ధ స్వరూపాన్ని ప్రతిబింబించిన ప్రచురణ

న్యూఢిల్లీ, 29 మే (మనప్రజాప్రతినిధి): ఆపరేషన్ సిందూర్ భారత సైనిక చరిత్రలో అపూర్వ విజయంగా నిలిచిందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ ద్వారా భారత్ కేవలం నాలుగు రోజుల్లోనే పాకిస్థాన్‌ను కాల్పుల విరమణ కోరే పరిస్థితికి తీసుకువచ్చిందని ఆయన వెల్లడించారు. ఇప్పటివరకు భారత్ ఎదుర్కొన్న ఇతర యుద్ధాలతో పోలిస్తే ఆపరేషన్ సిందూర్ పూర్తిగా భిన్నమైనదిగా నిలిచిందని వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన ప్రత్యేక స్మారక ప్రచురణను విడుదల చేసిన సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ పుస్తకం కేవలం చారిత్రక సంఘటనల సమాహారం మాత్రమే కాదని, యుద్ధంలో పాల్గొన్న భారత సైనికుల వ్యక్తిగత అనుభవాలను కూడా ఆవిష్కరిస్తుందని తెలిపారు. ఆధునిక యుద్ధంలో నాయకత్వం, ధైర్యం, ఒత్తిడిలో సరైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం ఎంత కీలకమో ఈ ప్రచురణ ద్వారా తెలుస్తుందని చెప్పారు.ఆపరేషన్ విజయవంతం కావడంలో భారత సైనికులు చూపిన అంకితభావం, త్యాగం, పట్టుదల ఈ పుస్తకంలో

4

# నేరేడుచర్లలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలి




నేరేడుచర్ల (మన ప్రజాప్రాతినిధి దినపత్రిక )నేరేడుచర్ల లో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేసి నేరేడుచర్ల గరిడేపల్లి పాలకవీడు మండల ప్రజలకు అందుబాటులో ఉంచాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు రాష్ట్ర మంత్రి శ్రీ ఉత్తంకుమార్ రెడ్డి ని కోరారు శుక్రవారం నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ లో పార్టీ ముఖ్యులతో కలిసి ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలోని ఏడు మండలాలకు కలిపి ఒకే ఒక ఫైర్ స్టేషన్ ఉండటం వల్ల ప్రజలకు అవసరానికి ఉపయోగపడటం లేదని అందువల్ల హుజూర్నగర్ ప్రాంతానికి ఒకటి నేరేడుచర్ల ప్రాంతానికి మరొక ఫైర్ స్టేషన్ ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని అలాగే నేరేడుచర్ల గరిడేపల్లి పాలకీడు మండలాలకు ఒక షీ టీంలు ఏర్పాటు చేయాలని తద్వారా విద్యార్థినులకు మహిళలకు ఎంతో రక్షణగా ఉంటుందని మరియు నేరేడుచర్లలో పోలీస్ సర్కిల్ కార్యాలయం ఏర్పాటు చేయాలని హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో డి.ఎస్.పి కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని అభివృద్ధిలో రాష్ట్రంలోనే ముందంజలో ఉంచేందుకు మంత్రి ఉత్తమ్ చేస్తున్న ప్రయత్నాలకు అభినందనలు తెలియజేస్తూనే ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న డిఎస్పీ కార్యాలయం ఏర్పాటు పోలీస్ సర్కిల్ కార్యాలయం ఏర్పాటు షీ టీం మరియు ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని అలాగే నేరేడుచర్ల కేంద్రంగా మినీ బస్సు డిపో ఏర్పాటు చేయాలని పాలకవీడు మండలంలోని మహంకాళి గూడెం వద్ద కృష్ణానదిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని తద్వారా ఈ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని ముఖ్యంగా డీ లిమిటేషన్ లో భాగంగా నేరేడుచర్లను అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని సూచించారుఆయన వెంట వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం, A I Y F జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను రైతు సంఘం మండల కార్యదర్శి కటికోల వెంకన్న ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ ఉన్నారు

# వరి పంట గడ్డిని నిప్పు పెట్టరాదు




**-గడ్డిని కాల్చడం ద్వారా పర్యావరణానికి ముప్పు**
**-అగ్ని ప్రమాదాలు జరిగి చనిపోతున్నారు**
**-నియమాలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడును**
**-ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్**

మనప్రజాప్రతినిధి/మనకొండూరు తేదీ 29 మే :ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ ఆవరణలో ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ రైతులు పంట వ్యర్థాలను గడ్డిని వారి యొక్క పొలాలలో చేన్లలో తగలబెట్టడం చేయకూడదు అన్నారు. భూమిలోనీ సారవంతమైన నేలలు దెబ్బ తింటాయి అన్నారు .అలాగే పంటకు అవసరమైన బ్యాక్టీరియా చనిపోతుంది, అంత కాకుండా ఇలా చేసిన వారిపై జీవో నెంబర్ 27 ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయి తెలియజేశారు. ఇతర రైతుల పంట పొలాలు మోటర్లు, పైపులైన్లు, విద్యుత్ వైర్లు, స్టార్టర్లు, కాలిపోతున్నాయని అన్నారు. జంతువులకు, మనుషుల ప్రాణాలకు ప్రమాదకరంగా ఉన్నట్లయితే నాన్ బెయిలబుల్ క్రిమినల్ కేసులు నమోదు చేయబడుతుంది తెలిపారు .ఇటీవల కాలంలో తాళ్లపల్లి గ్రామ శివారులో తన వరి పొలంలో గడ్డికి నిప్పు పెట్టగా ఎలుక నారాయణ అనే రైతు అదే మంటల వల్ల మరణించడం తెలిసిందే,అలాగే అనంతారం గ్రామపంచాయతీ పరిధిలో ఇలాంటి నిర్లక్ష్య పూరితమైన చర్యల వల్ల సుమారు 300 ఎకరాలలో నిప్పు అంటుకొని పదిమంది రైతులకు నష్టం వాటిల్లింది కావున రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ వారి పొలాలలో చేన్లలో పంట వ్యర్థాలను కాలపెట్టకూడదని దానికి ప్రత్యామ్నాయంగా ఇతర చర్యలు తీసుకోగలరని సూచిస్తున్నాము.


# డాక్టరేట్ సాధించిన స్నేహితుడికి ఘన సన్మానం...
## స్నేహితుడు, ఉపసర్పంచ్ కి సన్మానం..



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,బచ్చన్నపేట, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. స్నేహితులు ఉన్నంత చదువులు చదివి ఎదిగి,ఉన్నంత స్థాయి సాధించడం ఎంతో గర్వంగా ఉందని బచ్చన్నపేట పూర్వ విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన కాజా హాసన్ తమిళనాడు అన్నమలై యూనివర్సిటీలో గణిత శాస్త్రంలో పీహెచ్డీ సాధించి డాక్టరేట్ పట్టా పొందడంతో తన స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ శాలువలతో సన్మానించారు.మరో మిత్రుడు బచ్చన్నపేట ఉప సర్పంచ్ గా బైరి రజిత వెంకటేశ్వర్లు గత ఎన్నికలలో గెలుపొందడంతో వారిని సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ స్నేహితులు చదువుతోపాటు రాజకీయాలలో రాణించడం ఎంతో గొప్ప విషయమని, ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.స్నేహితులందరం రానున్న రోజులలో తమకు తోచిన విధంగా సేవా కార్యక్రమాలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ప్రవీణ్,మల్యాల హరినాథ్,గిరబోయిన పరశు రాములు,అనిల్ గోలి బుచ్చిరాజు, సుభాష్,నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలో దోచుకుంటున్న పంచాయతీ కార్యదర్శి గ్రామ సర్పంచ్
## పనులు చేయకున్నా పంచాయతీ అకౌంట్లో నుంచి డబ్బులు డ్రా

(సదాశివపేట టౌన్ రిపోర్టర్ మన ప్రజాప్రతి నిధి మే29): సదాశివపేట మండలం సూరారం గ్రామం పంచాయతీ కార్యదర్శి సర్పంచ్ ఇద్దరూ కలిసి అక్రమాలకు పాల్పడ్డారు అని గ్రామస్తులు వార్డు మెంబర్లు ఆరోపిస్తున్నారు చేయవల్సిన పనులు అభివృద్ధి పనులు కేవలం పత్రాలకే పరిమితమయ్యాయని వార్డ్ మెంబర్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు మురికి కాలువలు సిసి కెమెరాలు సింగల్ మోటర్ పాత బోర్ రిపేర్ ట్రాక్టర్ రిపేర్ వర్కు చేయకున్నా చేశామని పంచాయతీ నుండి (58.071 రూపాయలు) వేరే వ్యకి అకౌంట్ లోకి డ్రా చేశారు పాత బోర్ రిపేర్ చేయడానికి (45.850 రూపాయలు ) వేరే వ్యక్తి అకౌంట్ లో డ్రా చేశారు ఇంకా ఎన్నో పనులు చేశామని పనులకు నిధులు కేటాయించినప్పటికీ అవి పూర్తిగా జరగలేదని చెబుతున్నారు కొన్నిచోట్ల పనులు ప్రారంభించడానికి ముందే పనులు పూర్తయినట్లు రికార్డుల్లో చూపించారని సూరారం గ్రామస్తులు ఆరోపిస్తున్నారు


Select Year
2026-2027
Purpose :
Tractor Repair And Tractor Maintance And Diesel Charges
Amount : ₹ 58,071
Paid To :
Golla Narsimlu
Bank Account No. :
*******6802
IFSC Code :
*******0099
Voucher No./Date :
XVFC/2026-27/P/1
[ 25/Apr/2026 ]
Signed by Sachiv :
Md Ahmed Pasha [29 days ago]
Signed by Sarpanch :
Mohd Maqdoom Patel [29 days ago]
Acknowledgement Received on :
29 days ago
Payment Received on :
29 days ago
e-Payment Order Created (29 days ago)
Payment Proposed by (Sachiv) DSC (29 days ago)
Signed by (Sarpanch) DSC (29 days ago)
PFMS Process (29 days ago)
Bank Payment (27 days ago)
View Work

# రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం
## కలెక్టర్ హైమావతి



మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :జిల్లాలో రైతులు ఇబ్బంది గురికాకుండా కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసేందుకు అన్ని విధాల ప్రయత్నాలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు.శుక్రవారం రోజు కొండపాక మండల కేంద్రంలోనీ గోదాం లను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగుతుందని వేగవంతం చేయడానికి జిల్లా యంత్రాంగం శాయశక్తిలా పనిచేస్తుందని తెలిపారు.మిల్లులలో స్థల కొరత కారణంగా దిగుమతి ఆలస్యం అవుతుందని ఈ సమస్యను పరిష్కరించడానికి కొనుగోలు వేగవంతం చేయడానికి ఆయా మండలాల స్థానికంగా ఉన్న పలు గోదాం లను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఈ గోదాం మొత్తం వరి దిగుమతి అనుకూలమని స్థానిక మార్కెట్ కమిటీ ఛైర్మన్, అధికారులు అందరూ కలిసి పనిచేయాలని సూచించారు..కొండపాక మండల కేంద్రంలోని గోదాములో చెత్త చెదారం, లేకుండా శుభ్రం చేసి స్థానిక సెంటర్ ల నుండి వరి ధాన్యం దిగుమతి చేయించాలని స్థానిక తహసిల్దార్ మల్లికార్జున్ నీ ఆదేశించారు.అకాల వర్షాల బారిన పడి ధాన్యం తడవకుండా, అలాగే కొనుగోలు సమస్యలు పరిష్కరిస్తూ రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయడానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని రైతుల పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలిపారు.

# దుర్గామాత ఉత్సవాలకు లక్ష్మాపురం సిద్ధం....





-శనివారం నుండి వైభవంగా వేడుకలు!
-శని,ఆదివారాల్లో అమ్మవారి జాతర, బోనాల కోలాహలం
-భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం
-సర్పంచ్ నూకల కల్పన రాజిరెడ్డి

మన ప్రజాప్రతినిధి దినపత్రిక,బచ్చన్నపేట, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. బచ్చన్నపేట మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో వెలసిన శ్రీ దుర్గామాత ఉత్సవాలకు సర్వం సిద్ధమైంది.గ్రామంలో శనివారం,ఆదివారం రెండు రోజుల పాటు దుర్గాదేవి ఉత్సవాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల మధ్య కొనసాగనున్నాయి.ఈ వార్షిక జాతర మహోత్సవాన్ని పురస్కరించుకుని లక్ష్మాపురం గ్రామం మరియు అమ్మవారి ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి.శనివారం బోనాల పండుగ ప్రత్యేక పూజలు,ఈ ఉత్సవాల ముందస్తు ఏర్పాట్లను పరిశీలించిన గ్రామ సర్పంచ్ నూకల కల్పన రాజిరెడ్డి శనివారం జరగబోయే కార్యక్రమాల గురించి క్లుప్తంగా వివరించారు. శనివారం ఉదయం నుంచే అమ్మవారికి అర్చకులు ప్రత్యేక అభిషేకాలు,విశేష అలంకరణలు నిర్వహిస్తారని తెలిపారు.అనంతరం మధ్యాహ్నం గ్రామ ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో,సాంప్రదాయబద్ధంగా తయారు చేసిన బోనాలను నెత్తిన పెట్టుకుని మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా వచ్చి దుర్గామాతకు నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకోనున్నట్లు పేర్కొన్నారు.ఆదివారం కూడా అమ్మవారికి వివిధ రకాల పూజలు, జాతర మహోత్సవం వైభవంగా కొనసాగుతుందని సర్పంచ్ తెలిపారు.రెండు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు పొరుగు గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండటంతో.. భక్తులకు, ముఖ్యంగా మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామ పంచాయతీ మరియు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తాగునీరు, మరియు లైటింగ్ వంటి అన్ని ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆమె వివరించారు.ఈ వేడుకల్లో భక్తులందరూ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో శివరాత్రి శ్రీకాంత్,నూకల రాజిరెడ్డి,నూకల సంజీవరెడ్డి,నూకల ఆధారెడ్డి,నూకల కృష్ణారెడ్డి,నూకల భూపాల్ రెడ్డి,చిలుక ప్రవీణ్,పంబాల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ పేదలకు గృహభరోసా

తరువాయి భాగం



పెరుగుదల, పట్టణ విస్తరణ వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా సమగ్ర మౌలిక సదుపాయాలతో కూడిన కాలనీల నిర్మాణం ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. ప్రతి గృహ సముదాయంలో డ్రైనేజీ వ్యవస్థ, వాహనాల పార్కింగ్ సదుపాయాలు, వాణిజ్య అవసరాలకు అనువైన స్థలాల ఏర్పాటు వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి అధికారులను ఆదేశించారు. స్థానిక పరిస్థితులను బట్టి అవసరమైతే పది అంతస్తుల వరకు భవనాలు నిర్మించే అవకాశాలను కూడా పరిశీలించాలని సూచించారు. పట్టణాల్లో భూమి కొరతను దృష్టిలో ఉంచుకొని నిలువు నిర్మాణాలపై దృష్టి సారించాలని తెలిపారు.హాల్, పడకగది, వంటగది, స్నానగది వంటి విభాగాల రూపకల్పనలో ప్రజల అవసరాలకు అనుగుణంగా విశాలత ఉండాలని మంత్రి పేర్కొన్నారు. వాస్తు అంశాలను కూడా పరిగణనలోకి తీసుకొని కుటుంబాలు సౌకర్యవంతంగా జీవించేలా నమూనాలు రూపొందించాలని సూచించారు. పేద కుటుంబాలు ఆత్మగౌరవంతో జీవించేందుకు ప్రతి ఇంటి రూపకల్పన ఉపయోగపడే విధంగా ఉండాలని స్పష్టం చేశారు. పార్కింగ్‌తో పాటు చిన్న వ్యాపారాల నిర్వహణకు అనువైన షాపుల ఏర్పాటుకు కూడా అవకాశం కల్పించాలని ఆదేశించారు. ప్రతి నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా పరిగణించి, అక్కడి ప్రజలకు అదే ప్రాంతంలో గృహాలు నిర్మించి అందించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని మంత్రి తెలిపారు. ప్రజలు తమ ఉపాధి కేంద్రాలకు దూరం కాకుండా నివాసాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించిన అనంతరం తుది డిజైన్లను ఖరారు చేసి, యుద్ధ ప్రాతిపదికన నిర్మాణ పనులు ప్రారంభించేందుకు రోజువారీ కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో పట్టణ పేదలకు నాణ్యమైన గృహాలు అందించే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# యాసంగిలో జాతీయ అగ్రస్థానంలో తెలంగాణ

తరువాయి భాగం





టన్నుల మార్కును దాటిందని మంత్రి తెలిపారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడలేదని అన్నారు. రాష్ట్ర రైతులు సాధించిన రికార్డు స్థాయి ఉత్పత్తి కారణంగానే ఈ ఘనత సాధ్యమైందని పేర్కొన్నారు. యాసంగి 202526లో రాష్ట్రవ్యాప్తంగా 64.36 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగి సుమారు 141 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి నమోదయ్యే అవకాశం ఉందన్నారు. ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించేందుకు ప్రభుత్వం భారీ స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు సుమారు 13 వేల రవాణా వాహనాలను వినియోగంలోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. కొనుగోలు, రవాణా, నిల్వల నిర్వహణ కోసం రెండు లక్షల మందికి పైగా సిబ్బందిని రంగంలోకి దింపినట్లు వెల్లడించారు. రైతుల ఖాతాల్లో ఇప్పటివరకు కనీస మద్దతు ధర కింద రూ.11,050 కోట్లను నేరుగా జమ చేసినట్లు పేర్కొన్నారు.ప్రస్తుత ఖరీఫ్, యాసంగి సీజన్లను కలుపుకుని రైతులకు చెల్లింపులు, కొనుగోలు కార్యకలాపాల కోసం సుమారు రూ.39,300 కోట్ల మేర వ్యయం జరుగుతోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల రైతులకు నష్టం జరగకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుందని చెప్పారు. వర్షానికి తడిసిన 10,214 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రత్యేక ఏర్పాట్ల ద్వారా ఉడికించిన బియ్యం మిల్లులకు తరలించి రైతులకు కనీస మద్దతు ధర అందేలా చర్యలు చేపట్టినట్లు వివరించారు. తెలంగాణ ప్రస్తుతం దేశ ఆహార భద్రతా వ్యవస్థకు వెన్నెముకగా మారిందని మంత్రి అన్నారు. భారత ఆహార సంస్థకు అత్యధిక బియ్యం సరఫరా చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని పేర్కొన్నారు. మార్కెట్ యార్డులకు వచ్చే ప్రతి ధాన్య గింజను కొనుగోలు చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. రైతులకు పూర్తి మద్దతు అందిస్తూ కొనుగోలు ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

# వ్యవసాయానికి యువత దూరం

-పల్లెల నుంచి పట్టణాలకు పెరుగుతున్న వలసలు
-లాభదాయకతపై అనిశ్చితితో వ్యవసాయానికి విముఖత
-భవిష్యత్ ఆహార భద్రతపై పెరుగుతున్న ఆందోళనలు






29 మే (మనప్రజాప్రతినిధి): భారతదేశం వ్యవసాయ ప్రధాన దేశంగా గుర్తింపు పొందినప్పటికీ, నేడు వ్యవసాయ రంగం ఒక కీలకమైన సవాలును ఎదుర్కొంటోంది. అదే యువత వ్యవసాయానికి దూరమవడం. ఒకప్పుడు రైతు కుటుంబాల్లో పుట్టిన పిల్లలు వ్యవసాయాన్ని తమ భవిష్యత్‌గా భావించేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. గ్రామీణ ప్రాంతాల్లో చదువుకున్న యువత వ్యవసాయాన్ని వృత్తిగా ఎంచుకోవడానికి ఆసక్తి చూపడం లేదు. ఉన్నత విద్య, పట్టణాల్లో ఉద్యోగ అవకాశాలు, మెరుగైన జీవన ప్రమాణాల కోసం యువత వ్యవసాయ భూములను వదిలి ఇతర రంగాల వైపు అడుగులు వేస్తోంది. ఈ ధోరణి కొనసాగితే రానున్న రోజుల్లో వ్యవసాయ రంగం తీవ్ర మానవ వనరుల కొరతను ఎదుర్కొనే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వ్యవసాయం పట్ల యువతలో ఆసక్తి తగ్గడానికి ప్రధాన కారణం ఆదాయంలో స్థిరత్వం లేకపోవడమే. వర్షాలు సకాలంలో పడకపోవడం, ప్రకృతి వైపరీత్యాలు, పెరుగుతున్న సాగు ఖర్చులు, మార్కెట్‌లో ధరల హెచ్చుతగ్గులు రైతులను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఏడాది పొడవునా కష్టపడి పంట పండించినా చివరికి లాభం వస్తుందనే హామీ లేకపోవడం యువతను నిరుత్సాహానికి గురి చేస్తోంది. మరోవైపు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో నెలనెలా జీతం వచ్చే ఉద్యోగాలు యువతకు భద్రతగా కనిపిస్తున్నాయి. ఫలితంగా వ్యవసాయం కంటే ఇతర రంగాలే మెరుగైన భవిష్యత్‌ను ఇస్తాయనే భావన బలపడుతోంది.గ్రామీణ ప్రాంతాల్లో విద్యా అవకాశాలు విస్తరించడంతో యువతలో ఆశయాలు కూడా మారుతున్నాయి. ఇంజినీరింగ్, వైద్యం, సమాచార సాంకేతికత, బ్యాంకింగ్, ప్రభుత్వ ఉద్యోగాలు వంటి రంగాల్లో స్థిరపడాలనే కోరిక పెరుగుతోంది. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు వ్యవసాయం కష్టాలు పడకుండా మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలని కోరుకుంటున్నారు. సమాజంలో కూడా వ్యవసాయాన్ని కంటే ఇతర వృత్తులకు ఎక్కువ గౌరవం లభిస్తోందనే భావన ఉంది. దీంతో వ్యవసాయం కుటుంబ సంప్రదాయంగా కొనసాగాల్సిన అవసరం లేదని యువత భావిస్తోంది. ఈ మార్పు గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం చూపుతోంది.మరోవైపు సాగుభూముల విభజన కూడా వ్యవసాయ భవిష్యత్‌ను ప్రశ్నార్థకంగా మారుస్తోంది. తరతరాలుగా భూములు చిన్నచిన్న ముక్కలుగా విడిపోవడంతో లాభదాయక వ్యవసాయం కష్టమవుతోంది. యాంత్రీకరణ, ఆధునిక సాంకేతిక పద్ధతుల వినియోగానికి కూడా పరిమితులు ఏర్పడుతున్నాయి. చిన్న కమతాల్లో వ్యవసాయం చేయడం వల్ల ఆదాయం మరింత తగ్గుతోంది. ఈ పరిస్థితుల్లో యువత వ్యవసాయాన్ని అభివృద్ధి అవకాశాలు ఉన్న రంగంగా కాకుండా ఆర్థిక ప్రమాదాలతో కూడిన రంగంగా చూస్తోంది. దీనివల్ల గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు మరింత పెరుగుతున్నాయి.అయితే దేశ భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయాన్ని యువతకు ఆకర్షణీయమైన రంగంగా మార్చడం అత్యవసరంగా మారింది. ఆధునిక సాంకేతికత, డ్రోన్ల వినియోగం, కృత్రిమ మేధస్సు ఆధారిత వ్యవసాయం, విలువ ఆధారిత ఉత్పత్తులు, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలు, మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తే యువత మళ్లీ వ్యవసాయం వైపు వచ్చే అవకాశం ఉంది. రైతుకు గిట్టుబాటు ధర, పంటలకు భద్రత, ఆధునిక శిక్షణ, సులభ రుణాలు, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే యువత వ్యవసాయానికి దూరమవడం కేవలం రైతు కుటుంబాల సమస్య మాత్రమే కాదు. అది దేశ ఆహార భద్రత, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, భావితరాల భవిష్యత్‌కు సంబంధించిన అత్యంత కీలకమైన అంశం. అందుకే వ్యవసాయంలో యువత భాగస్వామ్యాన్ని పెంచడం నేటి అత్యవసర జాతీయ అవసరంగా మారింది.

# ఆపరేషన్ సిందూర్‌కు రక్షణ మంత్రి ప్రశంసలు

తరువాయి భాగం




ప్రతిబింబించాయని రక్షణ మంత్రి పేర్కొన్నారు. యుద్ధరంగంలో సైనికులు ఎదుర్కొన్న సవాళ్లు, వాటిని అధిగమించిన విధానం దేశ ప్రజలకు స్ఫూర్తినిస్తాయని అన్నారు. దేశ భద్రత కోసం సైన్యం చేస్తున్న త్యాగాలను ప్రజలు అర్థం చేసుకోవడానికి ఈ ప్రచురణ ఉపయోగపడుతుందని వివరించారు. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు సైనికులు చెల్లిస్తున్న మూల్యం ఎంతో గొప్పదని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. వారి సేవలు, త్యాగాలకు గౌరవం ఇవ్వడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. దేశ రక్షణ కోసం సైన్యం చేస్తున్న కృషిని గుర్తించి, ప్రజలు కూడా బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించాలని సూచించారు.ఆపరేషన్ సిందూర్‌ను అమలు చేసిన ప్రతి సైనికుడికి ఈ ప్రచురణ ఒక నివాళిగా నిలుస్తుందని ఆయన చెప్పారు. యుద్ధ విజయాల వెనుక ఉన్న మానవీయ కోణాన్ని ప్రజలకు చేరవేసే ప్రయత్నంగా ఈ పుస్తకాన్ని అభివర్ణించారు. భారత సైనికుల అచంచల దేశభక్తి, సేవా తత్వం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. దేశ భద్రత, సార్వభౌమత్వ పరిరక్షణలో భారత సాయుధ దళాలు పోషిస్తున్న పాత్రను గుర్తు చేస్తూ, ఆపరేషన్ సిందూర్ విజయగాథను మరింత మందికి చేరవేయాల్సిన అవసరం ఉందని రక్షణ మంత్రి అభిప్రాయపడ్డారు. ఈ ప్రచురణ ద్వారా దేశ ప్రజలు సైనికుల సేవలను మరింత దగ్గరగా అర్థం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.

# సైబర్ నేరాలపై కఠిన చర్యలు



అమరావతి, 29 మే (మనప్రజాప్రతినిధి): రాష్ట్రంలో పెరుగుతున్న సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయడానికి జీరో ఎఫ్‌ఐఆర్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో సైబర్ నేరాల నివారణకు తీసుకుంటున్న చర్యలపై నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో ఆయన కీలక సూచనలు చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సైబర్ నేరగాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవాలని పేర్కొన్నారు. సైబర్ మోసాలకు గురైన బాధితులు సైబర్ వార్ రూమ్‌కు ఫోన్ చేసిన వెంటనే జీరో ఎఫ్‌ఐఆర్ నమోదు చేసే విధానం అమల్లో ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత బ్యాంకులను అప్రమత్తం చేసి, గోల్డెన్ అవర్ సమయాన్ని సమర్థంగా వినియోగించుకోవాలని ఆదేశించారు. నేరగాళ్ల అకౌంట్ల నుంచి డబ్బులు బదిలీ చేసుకునే అవకాశం లేకుండా వేగంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణలో సమయస్ఫూర్తి అత్యంత కీలకమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదులపై వెంటనే స్పందించడం ద్వారా భారీ ఆర్థిక నష్టాలను నివారించవచ్చని అన్నారు. సైబర్ మోసాలకు గురైన ప్రజలకు వేగంగా సహాయం అందేలా వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. పోలీస్ పెట్రోలింగ్ మాదిరిగానే సైబర్ పెట్రోలింగ్ వ్యవస్థను కూడా బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆన్‌లైన్ వేదికల్లో జరిగే అనుమానాస్పద కార్యకలాపాలను నిరంతరం పర్యవేక్షించాలని చెప్పారు. సైబర్ నేరగాళ్ల వ్యూహాలను ముందుగానే గుర్తించి ప్రజలు వారి బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సైబర్ భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచడం కూడా అంతే ముఖ్యమని ముఖ్యమంత్రి అన్నారు. బ్యాంకింగ్ మోసాలు, నకిలీ లింకులు, ఓటీపీ మోసాలు, డిజిటల్ మోసాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల

# నేరేడుచర్ల ఎస్సై సైదిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గంజాయి శ్రీనివాస్...




**సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం నేరేడుచర్ల మండలం నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సైదిరెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలిసిన ప్రజాప్రతినిధిపత్రిక,ప్రజాప్రతినిధి టీవీఛానల్ చైర్మన్ గంజాయి శ్రీనివాస్**




మనప్రజాప్రతినిధి//నేరేడుచర్ల: హుజూర్ నగర్ నియోజకవర్గం నేరేడు చర్ల మండలం నూతన ఎస్సై సైదిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి అనంతరం శాలువతో ఘనంగా సన్మానం చేసి అభినందనలు తెలిపిన మనప్రజాప్రతినిధి పత్రిక, ప్రజాప్రతినిధిటీవీ చానల్ చైర్మన్ గంజాయి శ్రీనివాస్ వారు మాటలాడుతూ నేరేడు చర్ల మండలం లో లాల్ లక్ష్మీపురం గ్రామంలో పార్టీలకతీతంగా శాంతిభద్రతల కోసం న్యాయబద్ధంగా పనిచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు చిలకరాజు శ్రీనివాస్ గంజాయి పరంజ్యోతి, శ్రీపాటి వెంకన్న, ఎడవల్లి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.







# లాల్ లక్ష్మి పురం లో సొంత ఇంటి కల నెరవేరాలని ఎంపీడీవోకి వినతి పత్రం అందజేసిన శీ నన్న..



**-పేద కుటుంబాలకు సౌకర్యవంతమైన, భద్రమైన,భవిష్యత్తు ఆత్మగౌరంతో జీవించేందుకు ప్రతి ఇంటి రూపకల్న ఉపయోగపడే విధంగా -అవసరాలకు అనుగుణమైన ఇండ్లను అందించాలి.**

**-అర్హులైన పేదవారి అందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలి**

**-రెండో విడతలో ఏలాంటి అవినీతి జరగకుండా అర్హులైన వారికి అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి..**

**-వెయ్యి కళ్ళతో ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురుచూస్తున్న నిరుపేద ప్రజలు..**

**-మనప్రజాప్రతినిధిపత్రిక, ప్రజాప్రతినిధి టీవీ ఛానల్ చైర్మన్ గంజాయి శ్రీనివాస్.**







మనప్రజాప్రతినిధి//నేరేడుచర్ల: నేరేడుచర్ల మండలం లాల్ లక్ష్మి పురం గ్రామమం లో గత కొన్ని సంవత్సరాల నుండి డబల్ బెడ్ రూమ్ ఇల్లు,ఇందరమ్మ ఇండ్లు లేక గుడిసెలలో నివసిస్తున్న పేద ప్రజలు,పాములు తేలు ఎప్పుడు ఏమొచ్చి కరుస్తాయో అని గ్రామ ప్రజలు బయోదలనకు గురవుతున్నా విషయం తెలుసుకున్నా ప్రజాప్రతినిధిపత్రిక, ప్రజాప్రతినిధిటీవీ ఛానల్ చైర్మన్ గంజాయి శ్రీనివాస్ పేదల సొంతింటి కల నెరవేరాలని ఈరోజు నేరేడుచర్ల ఎంపీడీవో గారికి వినతిపత్రం అందజేసి వారు మాట్లాడారు.తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరా మహిళ పథకం రెండో విడతకు రంగం సిద్ధమైంది రాష్ట్రవ్యాప్తంగా పేదలకు గృహ అవకాశాలు కల్పించే లక్ష్యంతో చేపట్టిన ఈ పథకాన్ని మరింత విస్తరించినందుకు ప్రభుత్వం చర్యలు వేగవంతం చేస్తుంది కాబట్టి నేరేడుచర్ల మండలం లాల్ లక్ష్మీపురం గ్రామంలో సొంత ఇల్లు లేక పూరి గుడిసెలలో కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇంద్ర మహిళ పథకం ద్వారా పేద ప్రజలకు ఆర్థిక సాయం అందించాలి ఎన్నో కలలతో ఎదురుచూస్తున్న ప్రజలు సొంత స్థలం ఉన్న నిరుపేద కుటుంబాలకు గృహ నిర్మాణం ఇందిరమ్మ ఇళ్లలో ఏలాంటి అవినీతి జరగకుండా అర్హులైన వారందరికీ ఇందిరమ్మండ్ల పథకం లబ్ధి చేకూరాలి పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవన వాతావరణం కల్పించాలి. మొదటి విడతలో గ్రామంలో ఏ ఒక్క కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు రాకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారు రెండో విడతలోనైనా గ్రామానికి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి పేద ప్రజలకు భరోసా ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గంజాయి పరంజ్యోతి, శ్రీపాటి వెంకన్న, ఎడవల్లి ప్రభాకర్, వానరాశి శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు